# గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్

# ఆగస్టు నెల రివ్యూ

స్వీయరచన: దిడిశెట్టి శ్యామ్‌కుమార్

(యం.యస్.సీ. బి.యడ్ . బీ.సీ.జే)

(ఫ్రీలాన్స్ జర్నలిస్టు)

సెల్ నెంబర్: 9492097974

# అభివృద్ధి పథంలో వరంగల్ నగరాభివృద్ధి సంస్థ

- అభివృద్ధి పనులలో గ్రేటర్ ముందంజ
- ప్రజల భాగసామ్యంతో పక్క ప్రణాళికలు
- అత్యధునిక వ్యవస్థలతో నగరంనంబర్ వన్

***అత్యాధునిక సౌకర్యాలతో వరంగల్ నగరాన్ని పచ్చదనం పరిశుభ్రత కలిగిన మహా నగరంగా తీర్చిదిద్దటానికి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, ఆధ్వర్యంలో నగరాభివృద్ధికై పటిష్టమైన ప్రణాళికలు అందుతున్నాయి. హరితహారం, స్వచ్ఛ భారత్ లాంటి కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పన్నుల్లో గ్రేటర్ వరంగల్ ముందంజలో ఉంటుంది. ప్రజల భాగస్వామ్యంతో ఆధునిక వ్యవస్థలతో నగరం నెంబర్ వన్‌గా రూపాంతరం చెందుబోతుంది. ఇందుకుగాను మహానగరపాలక సంస్థ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహిస్తుండటంతో శరవేగంగా మహానగరం అభివృద్ధి పథం వైపు దూసుకుపోతుంది.***



చారిత్రాత్మక నగరంగా ప్రసిద్ధి చెందిన వరంగల్ ఆధునిక వ్యవస్థలతో స్మార్ట్ సిటీగా పరిణితి చెందబోతుంది. దేశంలోని మహనగరాల్లో ఒకటిగా చోటు సంపాధించి నగరాన్ని అభివృద్ధి పథం వైపు తీసుకెళ్లడానికి నగరపాలక సంస్థ పక్క ప్రణాళికలు సిద్ధం చేసింది. నగరంలో 58డివిజన్లతో సుమారు 8.20 లక్షల జనాభాతో 2.45 లక్షల ఇండ్లు 409 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణములో వరంగల్ మహనగరం అభివృద్ధిలో పురోగతి చెందుతుంది. నగర వాసుల సౌకార్యార్థం విశాలమైన నగరనిర్మాణంలో భాగంగా హాకర్స్ జోన్స్, రిక్రియేషన్ జోన్ల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. నగరం సస్యశ్యామలంగా పచ్చదనం పరిశుభ్రత కలిగిన మహనగరంగా మారిపోనుంది. గ్రేటర్‌వరంగల్ రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా ఇతర నగరపాలక సంస్థలకు ఆదర్శంకాబోతుంది. ఇప్పటికే నగరంలోని 58 డివిజన్లలో హరితహారం కింద 1.65 లక్షల మొక్కలు మహానగరపాలక సంస్థ పరిధిలో నాటేందుకు పంపిణి పూర్తి అయింది. నగరంలో బిల్‌గేట్స్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఆధునిక మరుగుదోడ్లు రానున్నాయి. నగర కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ సంబందిత ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ నగరాని కాలుష్యరహిత నగరంగా తీర్చి దిద్దేందుకుపటిష్టమైన ప్రణాళికలు అమలు చేస్తున్నారు.

**అందుభాటులోకి అత్యాధునిక సేవలు**:- కాగిత రహిత సేవలు అందించడానికి ఇ-కార్యాలయం నగర ప్రజలకు అందుబాటులోకి రానుంది. దీనితోఅభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు కలిగిన రోడ్లు డ్రైయిన్‌లు పైపులైన్ల నిర్మాణాలు తదితర పనుల వివరాలను ఎప్పటికప్పుడు గ్రేటర్ వెబ్‌సైట్‌లోకి అనుసంధానం చేస్తారు, తద్వారా అభివృద్ధి పనులను ఆన్‌లైన్‌లో ఉంచుతారు నగరంలో వ్యర్ధాలు లేకుండా క్లీన్ సిటీగా ఉంచడానికి ఇంటింట తడి, పొడి చెత్తను సేకరించి శాస్త్రీయ విధానాల ద్వారా కంపోస్టును తయారు చేసి వాడకంలోకి తెస్తున్నారు. త్వరలోనే మహానగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 6.23 కోట్ల రూపాయలతో మహా నగరంలో మోడల్ మార్కెట్ నిర్మాణాన్ని చేపట్టనున్నారు, గ్రేటర్ వరంగల్‌కు ఆధునికత కలిగిన క్రికెట్ క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేసేందుకు బొల్లికుంట శివారులో 20 ఎకరాల స్థలాన్ని నగర కార్పోరేషన్ కేటాయించింది.




**ఆదర్శ నగరంగా గ్రేటర్ వరంగల్**:- తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ సిటీని ఆదర్శ నగరంగా తీర్చి దిద్దాలనే సంకల్పంతో గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ ప్రజలను ప్రభుత్వ కార్యక్రమాలలో భాగసామ్యులుగా చేస్తూ అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుంది. నగరంలో పరిశుభ్రత పారిశుద్యం స్థలాల క్రమబద్దీకరణలతో పాటు ప్రభుత్వ స్థలాల సద్వినియోగంతో పార్కుల ఏర్పాటు హరితహారం తదితర ప్రజా సంక్షేమ కార్యక్రమ నిర్వహణలో నగరాభివృద్ధి సంస్థ ముందంజలో ఉంటుంది. నగరంలోని ప్రజా జీవనానికి అసౌకర్యాలు కలుగకుండా సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు ప్రత్యక్షంగా నగర వాసులతో సమీక్షలు జరుపుతూ ప్రజా సౌకర్యాలకు ఆటంకాలు ఏర్పడకుండా సమస్యలకు సత్వర పరిష్కారమార్గాలను అవలంబిస్తూ నగరాన్ని అత్యంత ఆదరణీయత కలిగిన నగరంగా తీర్చిదిద్దుటలో కార్యక్రమ నిర్వహణలను చేపడుతున్నారు. గడిచిన కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు స్వచ్ఛ భారత్ హరితహారంలో రాష్ట్రంలోనే నగరం ముందంజలో ఉండటం, నగరం స్మార్ట్ సిటీగా ఎంపిక కావడం హృదయ్, అమృత్ పథకాలలో నగరానికి చోటుదక్కడం శుభసూచకం. రానున్న కాలంలో నగర వాసులు అత్యధునిక టెక్నాలజిని ఉపయోగించుకోని అభివద్ధి పథం వైపు పయనించడానికి వరంగల్ మహానగరాభివృద్ధి సంస్థ కృషి చేస్తుంది.

# పారిశుద్ధ్య పనులతో శోభాయామానంగా నగరం

***మహానగర పరిసర ప్రాంతాలలో సీజన్‌లో వచ్చే వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తంగా ఉండేటట్లుగా వరంగల్ మహానగరపాలక సంస్థ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించి వ్యాధుల పట్ల ప్రజలలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. వరంగల్ మహానగరపాలక సంస్థ అధికారులు పారిశుద్ధ్య పనులపై శ్రద్ధ వహిస్తూ, పారిశుభ్రతకు మారు పేరుగా మహానగరాన్ని ఉంచుతున్నారు.***



- **పరిశుభ్రతకు మారు పేరుగా నగరం**
- **విజయ వంతంగా పారిశుద్ధ్య పనులు**

నగరంలోని పరిసరాల పరిశుభ్రతకు గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు అత్యంత ప్రాధాన్యతనిస్తూ నగర పాలక సంస్థ పారిశుద్ధ్య పనులకు శ్రీకారం చుట్టి అన్ని డివిజన్లలోని అధికారులతో సమీక్షలు నిర్వ హించి ప్రజలు సీజన్ వ్యాదుల భారిన పడకుండా తగు చర్యలు తీసుకున్నారు. వ్యాదుల పట్ల ప్రజలలో అవగాహన కల్గించుటకు వైద్యాధికారులతో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేసింది మహానగరపాలక సంస్థ. మున్సిపల్ కార్మికుల సమ్మెతో కొంతవరకు పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారిన నగరంలోని ప్రజల ప్రయోజనాల దృష్ట్యా దినసరి కార్మికుల అత్యవసర సేవలను వినియోగించుకొని నగరంలో పరిశుభ్రతను పారిశుద్ధ్యాన్ని అదుపులో ఉంచడంలో వరంగల్ మహానగరపాలక సంస్థ విజయం సాధించింది. నగరంలో పర్యావరణ పరిరక్షణకు అన్ని విధాల చర్యలు తీసుకోవడంతో ప్రధాన రహదారులన్ని పరిశుభ్రతతో ఉంటున్నాయి. పారిశుద్ధ్య కార్మికులు ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షనలో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే కార్యక్రమాలను చేస్తూ నగరాన్ని క్లీన్ సీటీ వైపు తీసుకెళ్లుతున్నారు, అదేవిధంగా ప్రజల నుండి వచ్చే సమస్యలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షనలో సమస్యల పరిష్కారానికి మహానగరపాలక సంస్థ కృషి చేస్తూ ప్రజల మెప్పు పోందింది. ఆకర్షనీయనగరాల సరసన వరంగల్ మహానగరపాలక సంస్థను చేర్చలన్న ప్రభుత్వ నిర్ణయంతో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నగరాభివృద్ధికి భవిష్యత్ కార్యచరణకు ప్రణాళికలు సిద్ధం చేశారు.



# తాగునీటి పథకం సద్వినియోగంతో-ఇంటింట మంచినీరు

*నగరంలో నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టిన మహానగరపాలక సంస్థ అధికారులు 178 కోట్లతో తాగునీటి పనులను పూర్తి చేసి తాగునీటి పథకం క్రింద గ్రేటర్‌లోని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ఇవ్వాలని సంకల్పించారు. 42 విలీన గ్రామాలలో తాగునీరు అంధించడానికి క్రొత్తగా పైపులైన్ల విస్తరణ చేపట్టనున్నారు.*

- గ్రేటర్‌లో ప్రతీ ఇంటికి నల్ల కనెక్షన్
- 178 కోట్లతో తాగు నీటి పనులు పూర్తి
- నగరంలో నీటి కొరత లేకుండా చర్యలు

నగరపాలక సంస్థలోని ప్రజలందరికి అందరికి త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో తాగునీటి పథకం క్రింద చెరువులను ఫిల్టర్ బెడ్‌లను ప్రమాణికత కలిగిన నాణ్యమైన పనులతో మరమ్మత్తులను అధికారుల పర్యవేక్షనలో చేపట్టి స్వచ్ఛమై తాగునీటిని నగర వాసులకు అందించే విధంగా గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ పటిష్టమైన ప్రణాళికలను రూపొంధించింది. ప్రస్తుతం గ్రేటర్ మున్సిపల్ లెక్కల ప్రకారం గ్రేటర్ పరిధిలో సుమారుగా 1, 73,439 గృహాలు ఉన్నాయి వాటిలో 95,312 నల్లా కనెక్షన్‌లు ఉన్నాయి. మిగిలిన గృహాలకు త్వరిత గతిన నల్లాలను మంజూరి చేసేందుకు కచ్చితమైన సమాచారాన్ని గూగుల్ ధ్వారా గ్రేటర్ పరిధిలోని అన్ని ఇండ్లను గుర్తించి పక్కా ప్రణాళికతో నీటిని అందజేయడానికి వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రతిపాదనలను సిద్ధం చేసింది. అనుగుణంగా ఇంజనీర్ల సహకారంతో దశల వారిగా ఇంటింటికి ఇరవై నాలుగు గంటల నీటి సరఫరా అందించుటకు కసరత్తు ప్రారంభించింది. కార్పొరేషన్ అధికారులు ఉన్నతాధికారుల సూచనల మేరకు సమావేశాలు నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వా లక్ష్యాలకు అనుగుణంగా మహానగరపాలక సంస్థ అధికారులు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్‌తో వరంగల్ మహానగరంలో నీటి కొరత లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లలో నిమగ్నమవడంతో నగరవాసులకు నీటి సమస్య తీరుతుందనే విశ్వసం మహానగరపాలక సంస్థ కల్పించింది. మహానగరంలో తాగునీరు సరఫరా వ్యవస్థను పటిష్ట పర్చడానికి అమృత్ పథకం ధ్వారా నిధులను సమకూర్చుకొని 42 విలీన గ్రామాల్లో అన్ని రకాల త్రాగునీరు అందించడానికి రాష్ట్ర మున్సిపల్ అధికారులతో సంప్రధింపులు జరిపి కొత్తగా పైపులైన్ల విస్తరణతో గ్రేటర్ వరంగల్‌కు తాగునీరు అందించే దిశగా మున్సిపల్ అధికారులు పావులు కదుపుతున్నారు. త్వరలో రోజూ త్రాగునీరును అంధించే వ్యవస్థను గ్రేటర్ అధికారులు రూపోంధించుకుంటున్నారు.

# విస్తరణతో నగరం సుందరవనం

*బల్దియా పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ప్రయాణ సౌకర్యార్థం అక్రమంగా రహదారులపై నిర్మించిన కట్టడాలను సంబంధిత నిర్మాణదారులను ఒప్పించి సమారస్యధోరిణితో చట్టపరమైన విధానంతో తొలగిస్తూ, ప్రజలను నగరాభివృద్ధిలో భాగస్వామ్యులుగా చేస్తున్నారు.* ***కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను అధికారులు చేపట్టి విశాలంగా చౌరస్తాలలో ఐలాండ్ ఏర్పాటులను పర్యవేక్షిస్తున్నారు.***

- **విశాలంగా చౌరస్తలో ఐలాండ్స్**
- **రాజకీయలకతీతంగా మహానగరాభివృద్ధి**

స్మార్ట్ సిటీగా రూపొందుతున్న వరంగల్ మహానగరంలో విశాలమైన పార్కింగ్ ఐలాండ్స్, ప్రయాణ సౌకర్యం కొరకు అక్రమంగా రహదారులపై నిర్మించిన కట్టడాలను చట్టపరమైన విధానంతో అధికారులు తొలగించి విశాలమైన ఐలాండ్స్‌ను అభివృద్ధి పరచాలని మహానగరపాలక సంస్థ కార్యచరణకు అనుగుణంగా నగరంలోని చౌరస్తాల మార్కింగ్‌లో అడ్డుగ ఉన్న కట్టడాలను తొలగించడానికి సంబంధిత నిర్మాణదారులను ఒప్పించి సామరస్య పూరిత ధోరిణిలో ప్రజలను నగరాభివృద్ధిలో భాగసామ్యులను చేయడంలో మహానగరపాలక కమీషనర్‌తో పాటు సిబ్బంది ప్రముఖ పాత్ర పోషిస్తుండటంతో నగరం త్వరితగతిన అభివృద్ధి జరుగుతుందని నగరవాసులు భావిస్తున్నారు. బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు కమీషనర్ ఆదేశానుసారం అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన హోర్డింగులు, ప్రచార బోర్డులు, నాలాలు గుర్తింపు సెల్లార్ల అనుమతిలేని భవన నిర్మాణాలు అక్రమంగా ఆక్రమించి కట్టిన కట్టడాలు తొలగించడంతో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి టౌన్ ప్లానింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించడంపై ప్రజల్లో హర్షం వ్యక్తం అవుతుంది.



**నగరంలో హకర్స్ జోన్ల ఏర్పాటు** : చిరువ్యాపారుల కొరకు హకర్స్ జోన్లు ఏర్పాటుచేయడానికి రూ॥3 కోట్లతో ప్రతిపాదలను రూపొంధించి త్వరితగతిన పనులు చేపట్టడానకి అధికారులు సన్నహాలుచేశారు. నగరంలో ప్రస్తుతం 1793 మంది చిరువ్యాపారులను గుర్తించి విరికోసం 18 చోట్ల హకర్స్ జోన్‌లు ఏర్పాటుకు గ్రిన్ సిగ్నల్ ఇచ్చారు. కాజీపేట మడికొండ జంక్షన్ నుండి ధర్మసాగర్ రోడ్ వరకు కడిపికొండ ఆర్వోబి క్రింద సోమిడిరోడ్ భాపూజీ నగర్ కూరగాయల మార్కెట్, పండ్ల మార్కెట్, జూబ్లీ మార్కెట్ రోడ్‌తో పాటు హన్మకొండ ప్రాంతంలోని ఫారెస్టు ఆఫీస్ నుంచి రెవెన్యూ కాలనీ సుభేదారీ పోలీస్ స్టేషన్‌రోడ్, డీఇవో ఆఫీస్ జంక్షన్, టిటిడి కళ్యాణ మండపము నుండి గ్రంధాలయ సంస్థ వరకు ప్రాక్టిసింగ్ స్కూల్ నుండి డైట్ కాలేజీ వరకు సైన్స్ కేంద్రం పరిసరంలో అంభేద్కర్ విగ్రహం నుంచి మున్సిపల్ అతిథి గృహం వరకు హాకర్స్ జోన్లతో పాటు వరంగల్ ప్రాంతంలోని అండర్ బ్రిడ్జీ నుంచి స్టేషన్ రోడ్ వరకు అండర్ బ్రిడ్జి నుంచి హంటర్ రోడు వైపు తిరిగి అండర్ బ్రిడ్జీ నుంచి ఖమ్మం రోడ్ వరకు హెడ్ పోస్టాఫిస్ జంక్షన్ నుండి అండర్ బిడ్జీ వరకు హాకర్స్ జోన్ల కొరకు మహానగరపాలక సంస్థ ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నగరంలో వివిధ ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి పెయిడ్ పార్కింగ్ కేంద్రాల నిర్వహన బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించారు ఇక నుండి నో పార్కింగ్ జోన్లలో ట్రాఫిక్ సమస్యలు తలేత్తకుండా రవాణ సౌకర్యాలకు అంతరాయం కలుగకుండా విశాలమైన రోడ్లతో పార్కింగ్ స్థలాలతో గ్రేటర్ వరంగల్ నగరం సువిశాలనగరంగా అభివృద్ధి చెందగలదనే ఆశాభావాన్ని బల్దియా అధికారులు వ్యక్తం చేస్తున్నారు. తదనుగుణంగా విస్తరణ పనులు వేగవంతం చేస్తూన్నారు. కొంతకాలంగా పెండింగులో ఉన్న అభివృద్ధి పనులు ఇటీవల వేగవంతమడంపట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేయడం గమనర్హం.



# బల్దియా ఎన్నికల ఏర్పాటులో - మహానగరపాలక సంస్థ అధికారులు

***త్వరలో మహానగరపాలక సంస్థలోని 58 డివిజన్లలో జరగబోయే ఎన్నికలకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే ఓటర్ లీస్టులు తయారు చేసి జనాభా ప్రతిపాదికన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టిలతో సమావేశాలు నిర్వహించి ఎన్నికలను సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను బల్దియా ఉన్నతాధికారులు చేపట్టినారు. అదనపు కమీషనర్ శ్రీ షాహిద్ మసూద్ గారు పలు మార్లు డివిజన్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ ఎన్నికల ఏర్పాట్లను చురుకుగా కొనసాగిస్తూన్నారు.***

- **నిష్పక్షపాతంగా ఎన్నికలకు ఏర్పాట్లు**
- **పోలింగ్ స్టేషన్ల ఏర్పాటుకు రంగం సిద్ధం**
- **సమీక్షలు నిర్వ హిస్తున్న అదనపు కమీషనర్**

మహానగరపాలక సంస్థ పరిధిలోని 58 డివిజన్లలో జరగ బోయే ఎన్నికల ఏర్పాటుకు మహానగరపాలక సంసంస్థ కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల ఏర్పాట్లను బల్దియా అదనపు కమీషనర్ శ్రీ షాహిద్ మసూద్ ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తున్నారు. 58వ డివిజన్లలో ఉన్న సుమారు 69 పోలింగ్ కేంద్రాలను సునితంగా పరిశీలిస్తున్నారు నగరంలో మొత్తం ఓటర్లు సుమారుగా 6,01,840 మంది ఉన్నారు. ఓటర్ల సౌలభ్యం కోరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ అదేశాల మేరకు ఓటర్ల జాబితాను సిద్ధం చేయడంతో పాటు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంతో డివిజన్ల బాధ్యతలను ఆయా అధికారులు నిర్వహిస్తునారు. ఎన్నికల ప్రక్రియలు పూర్తి అయ్యేవరకు అధికారులు అప్రమత్తతో కార్యకలాపాలను నిర్వహించాలని కమీషనర్ సర్ఫరాజ్ అదేశాలను జారిచేయడంతో సంబంధిత అధికారులు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమావేశాలు నిర్వహించి, ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా సహకరించల్సిందిగా అవగాహణ సధస్సులు నిర్వహిస్తూ ఎన్నికల ఎర్పాట్లును చురుకుగా కొనసాగిస్తున్నారు. ప్రజల నుండి వచ్చే అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని ఓటర్లకు సాధ్యమయేంత దగ్గరగా పోలింగ్ స్టేసన్లు ఉండేటట్లు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ శ్రీ షాహిద్ మసూద్ ఎన్నికల నియమావళిని సంబంధిత అధికారులకు వివరించారు, నగర విస్తీర్ణం 110 చదరపు కిలో మీటర్ల నుండి 408 చదరపు కిలో మీటర్ల కు చేరడంతో కొత్తగా 58 డివిజన్లను జనాభా ప్రాతిపాదికన ఏర్పాటు చేయడమైందని 58 డివిజన్లలో నవంబర్ లేదా డిసెంబర్లో ఎన్నికలు జరిగే అవకాశముందన్నారు. నిబంధనలకనుగుణంగా సరియైన ప్రతిపాదికనే పోలింగ్ కేంద్రాల ఏర్పాటు జరుగుతుందని అదనపు కమీషనర్ శ్రీ షాహిద్ మసూద్ తెలిపారు. ఈ క్రమంలో గ్రేటర్ ఎన్నికల్లో 58 డివిజన్లలో జరగబోయే ఎన్నికల నిర్వహణ విజయవంతం కావడానికి బల్దియా అధికార యంంత్రంగం అప్రమత్తమైంది.

# రిక్రియేషన్ జోన్‌గా - గ్రేటర్ వరంగల్

***ఆహ్లాదకర వాతావరణంలో హైద్రాబాద్ తరహా ఓరుగల్లును పర్యాటక కేంద్రంగా రూపొందించటానికి మహానగరపాలక సంస్థ కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ ప్రత్యేక దృష్టి సారించారు. నగరంలోని చెరువులు పరిసర ప్రాంతాలను రిక్రీయేషన్ జోన్లుగా తయారయ్యే విధంగా కన్సెల్టెన్సీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. దీనితో నగరలోని వివిధ చెరువుల పరిసర ప్రాంతాలకు మహర్దశరానున్నది.***

- **హైదరాబాద్ తరహాలో ఓరుగల్లు**
- **చెరువులు పరిసరా ప్రాంతాలకు మహర్ధశ**
- **సందర్శకులకు పర్యటక కేంద్రంగా గ్రేటర్**

ఇక నుండి నగరవాసులు ఆహ్లదకర వాతవరణం కోసం ఎక్కడికో వెళ్ళవలసిన ఆవసరం ఉండక పోవచ్చు నగర ప్రజలు సేదాతీర్చేందుకు గ్రేటర్ కార్పోరేషన్ అధికారులు 5 నుంచి 15 కోట్ల రూపాయలతో నగరం నడిబొడ్డున ఉన్న చెరువులను వాటి పరిసర ప్రాంతాలను రిక్రియేషన్ జోన్‌లుగా రూపొందించనున్నారు. వరంగల్ నగరాన్ని సందర్శనాత్మక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు గ్రేటర్ మున్సిపల్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. సుమారు పది కోట్ల రూపాయల పనులతో కార్యచరణకు శ్రీకారం చుట్టి నగర ప్రజల కొరకు చెరువులు పరిసర ప్రాంతాలలో రిక్రియేషన్ జోన్ ఏర్పాటుకు అధికారులు సన్నహాలు చేస్తున్నారు.

**పర్యాటక ప్రాంతంగా బంధం చెరువు:** నగరంలో నిట్ సమీపంలోని బంధం చెరువును పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అధికారులు ఇప్పటికే హైదరాభాద్‌కు చెందిన కన్సల్‌టెన్సీ డి.పి.ఆర్‌కు బాధ్యతలు అప్పగించింది. బంధం చెరువును పరిసరాలను గ్రీనరీ కొరకు చెరువులో బోటింగ్ ఏర్పాటుకు వీలుండేందుకు ఈ.యఫ్.ఐ.బి, కన్సల్‌టెన్సీ ప్రణాళికలు రూపోంధించుకుంది. ఈ విషయమై నగర కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్, రిక్రియేషన్ జోన్ పై ప్రత్యేక దృష్టి సారించి కన్సల్‌టెన్సీ ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి గ్రేటర్ వరంగల్‌లో పర్యాటక అభివృద్ధి పనులకు అమోదం వ్యక్తం చేయడమైంది. బంధం చెరువు చుట్టు 3 ఎకరాలలో గ్రీనరీ ఏర్పాటు బోటింగ్ సదుపాయం చాలా మంది కూర్చోవడానికి మెగా స్టేడియాన్ని నిర్మించాలని ప్రతిపాదనలు రూపొందాయి. రీక్రియేషన్ జోన్ చుట్టు పర్యాటకులు ఆహ్లదం పొందేందుకు గ్రీనరీ, బోటింగ్‌తో పాటు డిజైన్ లైట్స్ రూపొందించి డిస్‌ప్లే మేళాలను ఏర్పాటు చేయనున్నారు. ఇదే తరహాలో నగరంలోని మిగితా ప్రాంతాలలోని అనువైన చెరువులను రిక్రియేషన్ జోన్‌లుగా మారనున్నాయి. వరంగల్ దేశాయిపేట ప్రాంతంలోని చిన్న వడ్డెపల్లి చెరువు సుందరీకరణపై మహానగరపాలకసంస్థ దృష్టి పెట్టింది. ఆ ప్రాంతాన్ని నగర గ్రేటర్ కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ సందర్శించడంతో చిన్నవడ్డేపల్లి చెరువుకు సెంట్రల్ డివైడర్లతో పాటూ రిక్రియేషన్ జోనుకు అనుకూలంగా ఉండగలదని ప్రజలు భావిస్తున్నారు.

# ఆకర్షణీయ నగరాల సరసన వరంగల్ మహానగరపాలక సంస్థ

***గ్రేటర్ వరంగల్‌లో అమలు చేస్తున్న విధానాలను అభివృద్ధిని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ జాబితాలో వరంగల్ మహానగరాన్ని చేర్చింది. స్మార్ట్ సిటీ పథకంలో నగరం ఎంపిక కావడంవల్ల నగరవాసులు అనేక ప్రయోజనాలు పొందనున్నారు. ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొనున్నారు. ఈ పథకంతో సుమారు 500 కోట్లతో నగరాభివృద్ధికి అవకాశం దక్కినట్లైయింది.***

- స్మార్ట్ సిటీ పథకంలో ఎంపికైన నగరం
- నగర వాసులకు అనేక ప్రయోజనాలు
- 500 కోట్లతో నగారాభివృద్ధికి అవకాశం



గ్రేటర్ వరంగల్‌లో అమలు చేస్తున్న విధానాలను అభివృద్ధిని పరిశీలించిన కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ జాబితాలో వరంగల్ మహానగరాన్ని చేర్చడంతో నగర వాసులకు అనేక ప్రయోజనాలు రాబోతున్నాయి. స్మార్ట్ సిటీలో ప్రధానంగా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నగరంలో వెల్లువెత్తే సమస్యలకు శాశ్వాత పరిష్కారం అంధించడానికి అనువుగా ఉంటుంది. పర్యావరణ పరిరక్షణ, నీటి సమస్యలు పైపు లీకేజీలు ట్రాఫిక్ నియంత్రణ, వీధులలో పేరుకుపోయిన చెత్త, నిషేదమున్న ప్రాంతాలపై నిఘా నగర పరిరక్షణ తదితర అంశాలను నగరంలో ఏర్పాటు కాబడే నెట్‌వర్క్ ద్వారా పర్యవేక్షించి వెంటనే తగు జాగ్రత్తలతో సమస్యలను అధిగమించవచ్చు . ఈ క్రమంలో మహానగరపాలక సంస్థ అధికారులు ప్రజలను ప్రతి కార్యక్రమాల్లో భాగస్వామ్యులను చేస్తూ, నగర పురోగాభివృద్దిలో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు. నగర కమీషనర్‌గా శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్ని సౌకర్యాలు కలిగిన నగరంగా వరంగల్‌ను అభివృద్ధి పరచాలనే దృఢ సంకల్పంతో నగరాన్ని అత్యున్న స్థానంలో ఉంచడానికి అహర్నిషలు కృషిచేస్తూనే ఉన్నారు. సంబంధిత అధికారులను సమన్వయ పరుస్తూ తానూ కార్యక్రమ నిర్వహణలో పాలుపంచుకుంటూ అందరికి అమోదయోగ్యంగా ఆదర్శంగా ఉంటూ నగరాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చేందుకు కృషి చేస్తున్నారు. నగర కమీషనర్‌గా శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ ప్రజలతో మమేకమై నగరాభివృద్ధిలో తనదైన శైలిని ప్రదర్శించి నగరాన్ని స్మార్ట్‌సిటీతో పాటూ హృదయ్, అమృత్ పథకాలను నగరానికి అందించారు.

# స్వచ్ఛభారత్ కార్యక్రమంలో నగరం నెంబర్ వన్



కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని వరంగల్ మహానగరపాలక సంస్థ, జాతీయ, రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. జాతీయ ర్యాంకు 33, రాష్ట్ర స్థాయిలో నెంబర్ వన్‌గా నిలిచి, పరిశుభ్ర నగరంగా క్లీన్ చీట్ అందుకుంది. దీనితో దేశంలోని మిగతా రాష్ట్రల నగరపాలక సంస్థలకు స్ఫూర్తినిస్తూ, వరంగల్ మహానగరపాలక సంస్థ జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రశంశల జల్లులు అందుకుంది.

- ♦ పరిశుభ్ర నగరంగా క్లీన్ చీట్
- ♦ జాతీయ ర్యాంక్ 33, స్టేట్ ర్యాంక్ నెంబర్ వన్
- ♦ గ్రేటర్ నగరపాలక సంస్థకు ప్రశంసల జల్లు

గ్రేటర్ వరంగల్ నగర కమీషనర్ సర్ఫరాజ్ అహ్మద్ నేతృత్వంలోని అధికార బృందం సమన్వయంతో పనిచేసి నగరాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడంతో దేశంలోని మిగితా రాష్ట్రల నగరపాలక సంస్థలకు వరంగల్ గ్రేటర్ మున్సిపల్ కార్పోరేషన్ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది. ఇందుకు నిదర్శనంగా కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమ నిర్వహణలో వరంగల్ నగరం జాతీయ స్థాయిలో 33వ స్థానం, రాష్ట్రస్థాయిలో నెంబర్ వన్‌గా నిలిచి అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు అందుకుంది. నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో అనేక కార్యక్రమ నిర్వహణలను చేస్తు నగరాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న నగర కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ అనతికాలంలోనే అనుకున్న లక్ష్యాలను చేరుకూంటున్నారు. నగరాభివృద్ధి విషయంలో తీరిక లేకుండా సంబంధిత శాఖ అధికారులతో నిత్యం సమీక్షలు నిర్వహిస్తూ ప్రత్యక్షంగా కార్యకలాపాలను పర్యవేక్షిస్తూ నగరాభివృద్ధిని ప్రతిష్టాత్మంకంగా తీసుకొని పక్క ప్రణాళికలతో నగరాన్ని జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో నిలపడానికి కృషి చేస్తున్న నగర కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ మరింత వేగంగా నగరాన్ని అన్ని సౌకర్యలు కలిగిన సిటీగా తీర్చిదిద్దే ఆలోచనలో ఉన్నారు.



**వ్యర్థాల నుండి ఉపయోగకరమైన ఉత్పత్తులు:** క్లీన్ సిటీ చాంపియన్‌షిప్‌తో వ్యర్థాల నుంచి ఉపయోగకరమైన ఉత్పత్తులను తయారు చేసుకునే ప్రక్రియలో గ్రేటర్ వరంగల్ రాష్ట్రంలోని ఇతర నగరపాలక సంస్థలకు మార్గదర్శిగా నిలుస్తుంది. బల్దియా ప్రత్యేక శ్రద్ధతో నగరంలోని ప్రతి ఇంటిలోని చెత్తను వ్యర్థాలను పారిశుధ్య కార్మికులచే తోపుడు

బండ్ల సహాయంతో తీసుకొచ్చి పొడిచెత్తను, తడి చెత్తను వేరుగా చేసి కొనుగోలు చేసేందుకు ఐ.టి.సీ, పి.యస్.పి.డీ సంస్థలతో ఒప్పందం చేసుకున్న ప్రకారం కొనుగోలు చేస్తారు. ఈ విధంగా దేశం మొత్తంలోనే వరంగల్ మహానగరాన్ని క్లీన్ సిటీగా రూపొంధించడానికి చెత్తను సేకరించి పరిసరాలలో వెస్టేజీ లేకుండా నగరంలో ఏర్పాటు చేసిన డ్రైవేస్ట్ సెంటర్లలో డంప్ చేయించి పారిశుద్ధ కార్యక్రమాలను బల్దియా అధికారులు నిర్వహిస్తున్నారు.

**అధ్యయన కేంద్రంగా నగరం:** సాలీడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్‌లో గ్రేటర్ వరంగల్ అధ్యయన కేంద్రంగా నిలుస్తోంది. దీనితో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల కార్పోరేషన్ అధికారులు ప్రతినిధులు నగరానికి వచ్చి ఇక్కడి విధానాలను అధ్యయనం చేస్తున్నారు. ఈ సాలీడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ పై అధ్యయనం చేయడానికి ప్రధాన కేంద్రంగా వరంగల్ నగరం విరాజిల్లు తుండటంతో ఇప్పటికే బల్దియా కార్యాలయ పరిసర ప్రాంతంలో తడి చెత్తతో సేంద్రియ ఎరువు తయరయ్యే బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటు చేసిన కార్పోరేషన్ అధికారులు రెట్టించిన ఉత్సాహంతో ఆత్మ విశ్వాసంతో నగరాన్ని జాతీయ స్థాయిలోనే నంబర్ వన్‌గా నిలబెటేందుకు సన్నాహాలు ప్రారంబించారు.

# నగారాభివృద్ధి అద్భుతదీపం అమృత్ పణ్రాళిక

- తాగు నీటికి అధిక ప్రాదాన్యం
- నగర నిర్మాణానికిచక్కటి పథకం
- నగరవాసులకు అధునిక సౌకర్యాలు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటల్ పట్టణ రూపాంతీకరణ పథకం (అమృత్)లో వరంగల్ మహానగరపాలక సంస్థ ఎంపిక కవడంతో నగరాసులకు అధునాతన సౌకార్యలు సమకూరనున్నాయి. 1,839 కోట్ల రూపాయలతో అమృత్ ప్రణాళిక సిద్ధమౌతుంది. ఈ పథకం ద్వారా నగరపాలక సంస్థలు ఎలాంటి అభివృద్ధి పనులు సాధించాలనే కేంద్ర పట్టణాభివృద్ది సంస్థ కార్యచరణకు ఐదేళ్ల ప్రణాళికను రూపొంధించింది. దీనిపై సమగ్రంగా అధ్యయనం చేసిన వరంగల్ మహానగరపాలక సంస్థ అధికారులు అమృత్ పథకం ద్వారా నగరాభివృద్దికి కావలసిన అంచనాలను నివేధికల రూపంలో తయారుచేసి సంబంధిత పై అధికారులకు పంపించారు.

**ప్రజా సౌకార్యాలు తీర్చుటకే అమృత్ పథకం**: అమృత్ పథకంలో త్రాగునీటికి అధిక ప్రాధాన్యత కల్పించారు. రెండో ప్రాధన్యాత అండర్ డ్రైనేజీ శానిటేషన్‌కు, మూడో ప్రాధన్యతగా వరద ముంపు కాలనీలలో స్మార్ట్ ఏడ్రైనేజీ విధానాన్ని అభివృద్ధి చేయడం, నాల్గో క్రమంలో ట్రాఫిక్, ఫుట్‌పాత్‌లు కూడళ్ల విస్తరణ పనులు చేపట్టాలి. ఐదో క్రమంలో పిల్లలకు పెద్దలకు ఉపయోగపడే పార్కులను అభివృద్ధి పరచాలి, అమృత్ పథకం నుండి వచ్చే నిధులలో 2.50శాతం పార్కులకు వినియోగించాల్సి ఉంటుంది. ఈ పథకం నుండి వచ్చే నిధులలో కేంద్రం వాటగా 50శాతం రాష్ట్రప్రభుత్వం వాట 20 శాతం, గ్రేటర్ వరంగల్ వాట 30 శాతం ఉంటుంది. ఇప్పటికే వరంగల్ మహానగరపాలక సంస్థ అమృత్ పథకాన్ని సద్వినియోగం చేసుకునే దిశగా నగరంలోని ప్రతి ఒక్కరికి తాగునీరు అంధించుటకు ప్రణాళికలు తయారుచేసుకుంటుంది. అదేవిధంగా డ్రైనేజీ . రవాణ సౌకర్యం కొరకు విస్తరణ పార్కుల పునరుద్ధరణ తదితర అంశాలపై వరంగల్ మహానగరపాలక సంస్థ దృష్టి సారించింది.

# మౌళిక వసతులకై నిధులు మంజూరు

♦ ఎస్సీ, ఎస్టీ కాలనీలో మౌళిక వసతులు

♦ అభివృద్ధి పనులకై 4 కోట్ల రూపాయాలు

నగరంలోని 58 డివిజన్లలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మౌళిక వసతుల అభివృద్ధి పనులకు గాను గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ కౌన్సిల్ అమోదం తెలిపింది. మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిల్‌లో 144 పనులకు గాను 14 కోట్ల రూపాయాలను మంజూరి చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. గ్రేటర్ పరిధిలోని 58 డివిజన్లలో అవసరమైన సీ.సీ. రోడ్లు, అంతర్గత రహధారులు, పైపులైన్లు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ పనులు, స్లాబ్ కల్వర్టులు తదితర పనులను ప్రారంభించడానికి టెండర్‌లను పిలవాలని కమీషనర్ శ్రీ సర్ఫరాజ్ అహ్మద్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళికల ద్వారా 9 కోట్ల రూపాయాలు, కార్పోరేషన్ నుంచి 5 కోట్ల రూపాయలను కేటాయించారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో 3 పనులకుగాను 37 లక్షల రూపాయలు కెటాయించారు అదేవిధంగా వరంగల్ తూర్పు నియోజవర్గంలో 29 పనులకు 2.60 కోట్లు, వరంగల్ పశ్చిమ నియొజక వర్గంలో 47 పనులకు గాను 4.80 కోట్ల రూపాయలు కేటాయించారు. వర్ధన్నపేటలో 47 పనులకు 4.90 కోట్లు, పరకాలలో 18 పనులకు 1.33 కోట్ల రూపాయలను మంజూరి చేస్తూ కౌన్సిల్ అమోధం తెలిపింది.